క్లుప్తంగా

మందిర నిర్మాణానికి ఆర్థిక సహాయం



సాయాన్ని అందజేస్తున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: బోరుభద్ర గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి మందిరానికి స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి రూ. పది వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బి.లక్ష్మయ్య, కె.భాస్కరరావు, ముద్దపు అనంద్, బి.సీతారాం ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఓటు నమోదుకు అధికారులకు దరఖాస్తు అందజేస్తున్న యువతి

ఇచ్ఛాపురం రూరల్: తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేయాలని తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్ సిబ్బందికి సూచించారు. బూర్జపాడు, కేశుపురం, ఈదుపురం పోలింగ్ కేంద్రాలను ఆదివారం సందర్శించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదుకు దరఖాస్తులు చేశారన్నారు. ఆయన వెంట వీఆర్వోలు ఉప్పాడ రాజారెడ్డి, సుందరరావు, బీఎల్‌వోలు ఉన్నారు.

తక్షణ సాయం అందజేత



సాయాన్ని అందజేస్తున్న నాయకులు

కవిటి: ఆర్.బైరిపురం గ్రామానికి చెందిన దుమ్ము దొండపాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఇతను వైఎస్సార్ బీమా పాలసీదారుడు. దీంతో అతని కుటుంబానికి తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని నామినీగా ఉన్న మృతిని భార్యకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం అందజేశారు. రెండో విడత పరిహారం లబ్ధిదారు బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ అవుతోందని పంచాయతీ కార్యదర్శి ఢిల్లేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పుల్లట జగదీష్, పిరియా ఆనందరావు, వైకుంతరావు ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగి సేవలు ప్రశంసనీయం



ఢిల్లేశు దంపతుల్ని సత్కరిస్తున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు

కవిటి: శిలగాం పంచాయతీ కొర్రాయిపుట్టుగ గ్రామానికి చెందిన కొర్రాయి ఢిల్లేశు భారత ఆర్మీలో 30 ఏళ్లపాటు వివిధ హోదాల్లో సేవలందించి హానరరీ కెప్టెన్ హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. దీంతో స్వగ్రామంలోని ఎస్‌జీఎఫ్ సభ్యులు ఢిల్లేశు,హేమ దంపతుల్ని ఆదివారం దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. కవిటి మండల కేంద్రంగా ఐదేళ్లుగా ఎస్‌జీఎఫ్ సేవాసంస్థలో వ్యవస్థాపక సభ్యునిగా ఢిల్లేశు విశేష సేవలు అందించారని నిర్వాహకులు కొనియాడారు. ఎస్‌జీఎఫ్ సంస్థ పురోభివృద్ధికి తన వంతు సహకరిస్తానని ఢిల్లేశ్ వెల్లడించారు.

మంత్రి బొత్సను కలిసిన ఎమ్మెల్సీ రామారావు



మంత్రిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కంచిలి: పలాస నియోజకవర్గం పరిధిలో ఆదివారం నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను ఎమ్మెల్సీ నర్తు రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని దుశ్శాలువతో సత్కరించారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఇద్దివానిపాలెం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం తనూజ

కవిటి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో భాగంగా ఈ నెల 11 నుంచి తిరుపతిలో జరగనున్న ఈత పోటీల్లో ఇద్దివానిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని హెచ్‌ఎం ఆర్‌ఎస్‌ఎం తనూజ, ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్‌అసిస్టెంట్ ఫాతిమా బేగం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆదివారం పాఠశాలలో అభినందించారు. అండర్-14 విభాగంలో వారధి ఉపేంద్రవర్మ (50 మీటర్లు), అండర్-17 విభాగంలో జోగి మహేంద్ర(100 మీటర్లు), అండర్-17 విభాగంలో వంక జగదీష్ (200 మీటర్లు) పాల్గొంటారని పాఠశాల వ్యాయామ శిక్షకుడు బడే లోకనాథం తెలిపారు.

అడుగడుగునా నీరాజనం



కాశీబుగ్గ: ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- సాధికార బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం

టెక్కలి:

సామాజిక సాధికార బస్సు యాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. పలాసలో ఆదివారం నిర్వహించిన యాత్ర కోసం తరలిన మంత్రుల బస్సుకు కోటబొమ్మాళి, నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి మండలాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులంతా ద్విచక్ర వాహనాలతో టెక్కలి చేరుకున్నారు. ఈ సందర్భంగా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పాలకేంద్రం ఎదురుగా గల రోడ్డు మీదుగా స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వివిధ కార్పొరేషన్లకు చెందిన చైర్మన్లు అంధవరపు సూరిబాబు, రాజాపు హైమావతి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రీజనల్ ఇన్‌చార్జి బెందాళం పద్మావతి, కరిమి రాజేశ్వరరావు, పాల వసంత్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల పార్టీ అధ్యక్షుడు బి.హరి, పి.ఫాల్గుణరావు, జీరు బాబూరావు, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, మోహన్, పి.రమేష్, ఎం.కిషోర్, కె.గోవింద్, ఎం.అప్పారావు, జయరాం, ఎన్.భీమారావు, మన్మథరావు, భాస్కర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, పి.శ్రీను, కె.కామేష్, జి.అప్పలరెడ్డి, రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రధాన మార్గాలు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సందడిగా మారాయి. అనంతరం స్థానిక పాత జాతీయ రహదారి మీదుగా సాధికార బస్సు యాత్రతో పలాస పయనమయ్యారు.



టెక్కలి: తొలుసూరుపల్లి రోడ్డు మీదుగా పలాస వెళ్తున్న సామాజిక సాధికార బస్సులో దువ్వాడ వాణి, నాయకులు



ఉద్దానం నుంచి ఆటో సభకు వస్తున్న జనం



టెక్కలి: ద్విచక్ర వాహనాలతో పలాస వెళ్తున్న టెక్కలి నియోజకవర్గం కార్యకర్తలు

తరలిన పార్టీ శ్రేణులు

నందిగాం: సామాజిక సాధికార బస్సు యాత్ర చేసేందుకు పలాస వెళ్తున్న వెనుకబడిన వర్గాల మంత్రులకు, నాయకులకు నందిగాం మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నందిగాం జాతీయ రహదారి వద్ద జై జగన్ నినాదాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని సత్కరించారు. అనంతరం సాధికారిత బస్సుతో పాటు పలాస ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లారు.



నందిగాం: ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బైక్ ర్యాలీగా..

కోటబొమ్మాళి: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద నుంచి పలాసలో జరిగిన సామాజిక సాధికార బస్‌యాత్రకు మద్దతుగా కోటబొమ్మాళి మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు 300 బైక్‌లతో ర్యాలీగా వెళ్లారు. ర్యాలీని పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, నాయకులు సుంకరి జనార్దనరావు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, గూట్ల లక్ష్మణరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, అక్కురాడ సురేష్ ఉన్నారు.



కోటబొమ్మాళి: బైక్‌ర్యాలీగా వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

ఎవరెవరు పాల్గొన్నారంటే..

కాశీబుగ్గ: పలాసలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార యాత్ర సభలో పలువురు నాయకులు పాల్గొన్నారు. హాజరైన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి, ఎంపీపీలు ఉప్పరపల్లి నీలవేణి, ఉంగ ప్రవీణ, డొక్కరి దానయ్య, నర్తు నరేంద్ర, రాపాక చిన్నారావు, పి.వి.సతీష్, బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, సనపల సింహాచలం, తమ్మినాన శాంతారావు, డబ్బీరు భవానీ శంకర్, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, దువ్వాడ మధుకేశ్వరరావు, మద్దిల హరినారాయణ, పలాస, మందస జెడ్పీటీసీ సభ్యులు మచ్చ రత్నాలు, సవర చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ:థింసా నృత్యంతో ఆకట్టుకుంటున్న గిరి బాలికలు



కాశీబుగ్గ: ప్రజలను ఆకట్టుకుంటున్న తప్పెటగుళ్ల ప్రదర్శన

ఉరకలేసిన ఉత్సాహం..

వజ్రపుకొత్తూరు రూరల్:

సామాజిక సాధికార యాత్ర పలాసలో ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాశీబుగ్గ-పలాస జట్ట పట్టణంలో సాగిన బస్సు యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రామక్రిష్టాపురం బైపాస్ రోడ్డు నుంచి కాశీబుగ్గ బస్‌స్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ జన సందోహం మధ్య సాగిన యాత్ర తిరనాళ్లను తలపించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి సీదిరి అప్పలరాజుపై అభిమానంతో పల్లెల నుండి పలాస వైపు అందరి అడుగులు స్వచ్ఛందంగా పడ్డాయి. దీంతో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో ఉన్న బస్ స్టాండ్ అవరణ, రోడ్లు జనంతో కిక్కిరిసిపోయాయి. మహిళలు, యువతీయువకులు భవనాలు, షాపులు, బస్టాండ్‌పైకి ఎక్కి జగన్ రావాలి..జగనన్నే కావాలంటూ నినాదాలు చేశారు. యాత్ర సాగిన దారిపొడువునా మహిళలు, యువకులు, వృద్ధులు మంత్రులు, నాయకులకు బ్రహ్మరథం పట్టారు. జగనన్న సంక్షేమ పథకాలతో తమ బతుకులు మారాయని.. జగనన్న నివ్వే మా భవిష్యత్, నివ్వే మా భరోసా అంటూ నినాదాలు హోరెత్తించారు. అలాగే మంత్రులు, నాయకులు క్రేన్ సాయంతో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు.



వజ్రపుకొత్తూరు రూరల్: బైక్ ర్యాలీగా బయలుదేరిన పార్టీ కార్యకర్తలు



వజ్రపుకొత్తూరు రూరల్: సందడి చేస్తున్న పార్టీ శ్రేణులు



వజ్రపుకొత్తూరు రూరల్: నాయకులు ప్రసంగాలకు కేరింతలు కొడుతున్న యువకులు



వజ్రపుకొత్తూరు రూరల్: జన సంద్రం మధ్య సాగుతున్న బస్ యాత్ర

అధికారం వైఎస్సార్‌సీపీదే..

- మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

మందస: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. కాశీబుగ్గలోని వైఎస్సార్ స్కేర్ వద్ద మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సమావేశానికి గిరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలతో ప్రజల జీవితాలు బాగు పడ్డాయన్నారు. కరోనా కష్టకాలంలో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమర్థవంతమైన పాలన అందించారన్నారు. పథకాలను అర్హులకు నేరుగా అందుతున్నాయని, అవినీతికి తావులేకుండా పోయిందన్నారు. గతంలో ఒక పథకం అందాలంటే తెలుగుదేశం పార్టీ నాయకుల చేతులు తడపనిదే పనులు అయ్యేవి కావన్నారు. నేడా పరిస్థితిలేదన్నారు. అన్ని విధాలా ఆలోచించి, ప్రభుత్వం పథకాలను మంజూరు చేస్తోందన్నారు. పలాస నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే కొన్నిపూర్తయ్యాయన్నారు. డబ్బు పంచేస్తున్నారు.. ఉచిత పథకాలంటూ ఊకదంపుడు ప్రసంగాలిస్తున్న టీడీపీ నాయకులు మళ్లీ అవే పథకాలను తాము కూడా ఇస్తామనడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రజలు వివేకవంతులై ఆలోచించాలన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకెళ్లి..ఇప్పుడు అనారోగ్యం పేరిట తప్పించుకు తిరుగుతున్నారన్నారు. క్యాబినెట్‌లో బీసీలను మంత్రులుగా ఎక్కువగా అవకాశం కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రబాబు కుయుక్తులను తరమికొట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి, మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి.. సంక్షేమాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న గిరిబాబు



కాశీబుగ్గ:బారికేడ్ల వెనుక నుంచి సభను చూస్తున్న అభిమానులు



వజ్రపుకొత్తూరు రూరల్: జగనన్నే మా నమ్మకం అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, పార్టీ కార్యకర్తలు

కిడ్నీ రోగికి పింఛన్ అందజేత

కవిటి: కిడ్నీలు పాడై డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన పది వేల రూపాయల పింఛన్ పథకం వరమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. లండారపుట్టుగకు చెందిన కిడ్నీ రోగి మామిడి గంగులుకు రూ. పదివేలు పింఛన్ మంజూరైంది. ఈ మొత్తాన్ని లబ్ధిదారుడికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి చామంతి, కుమారుడు శివాజీ, నాయకులు మామిడి మోహనరావు, బంగారు భాస్కరరావు, నర్తు సారధి పాల్గొన్నారు.



కిడ్నీ రోగికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

ఇచ్ఛాపురం రూరల్: వర్షాలు కురవకపోవడంతో పంట ఎండిపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏపీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం లొద్దపుట్టి విజయ స్థూపం వద్ద విలేకరులతో మాట్లాడారు. నాట్లు వేసిన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం చేయాలని, ప్రత్యామ్నాయ పంటలకు అవకాశం కల్పించాలని అన్నారు. బాహుదానదిపై ఉన్న 11 ఓపెన్ హెడ్ చానెళ్లను మరమ్మతులు చేయాలని, నియోజకవర్గంలో ఉన్న నాలుగు సాగర్‌లను వినియోగంలోకి తెచ్చి సాగునీరు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ బీసీ జనరల్ సెక్రెటరీ బీన ఢిల్లీరావు, నెయ్యిల ఉమామహేశ్వరరావు, ఇరోతు శ్రీనివాస్, బొమ్మిడి దిలీప్, బాకి మాధవరావు, బాలరాజు కోరారు.

మేధా సమ్మాన్‌ను విజయవంతం చేయాలి

సోంపేట: సోంపేటలో డిసెంబర్ పదో తేదీన నిర్వహించనున్న మేధాసమ్మాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి నారాయణ చౌదరి కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అధ్యక్షతన సోంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో అసోసియేషన్ ప్రతినిధుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవినారాయణచౌదరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి మాట్లాడుతూ.. ఏటా నిర్వహించే మేధా సమ్మాన్‌ను ఈసారి సోంపేటలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. పదో తరగతి పరీక్షల్లో జిల్లా, పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మేధాసమ్మాన్ అవార్డులతో సన్మానించనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన ఉపాధ్యాయులను సత్కరిస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కృషి చేయాలన్నారు. సంఘ ముఖ్యసలహాదారుడు ప్రసాద్ చౌదరి, సంయుక్త కార్యదర్శి రామహరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవినారాయణ చౌదరి

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేసి..



పింఛన్ అందజేసేందుకు ఆస్పత్రికి వెళ్లిన వలంటీర్ ఉత్తరమ్మ

టెక్కలి రూరల్: తొలుసూరుపల్లి గ్రామానికి చెందిన బుడత తారకేశ్వరరావు కిడ్నీ వ్యాధితో విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈయనకు ఈ నెలకు మంజూరైన పది వేల రూపాయల పింఛన్‌ను తొలుసూరుపల్లి గ్రామ వలంటీర్ కనికట ఉత్తరమ్మ ఆస్పత్రికి వెళ్లి ఆదివారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. గ్రామస్తులు ఆమెను అభినందించారు

పారదర్శకంగా ఓటర్ల నమోదు ప్రక్రియ

కంచిలి: ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలు చేసే ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నట్లు స్థానిక తహసీల్దార్ ఎస్.హైమావతి పేర్కొన్నారు. రెండ్రోజులు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో భాగంగా ఆదివారం ఆమె పలు పోలింగ్ బూత్‌ల పరిధిలో పరిశీలించారు. ఇందులో భాగంగా కొల్లూరు పోలింగ్ బూత్‌లో పరిస్థితిని సమీక్షించారు. అక్కడి బీఎల్‌ఓగా వ్యవహరిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ కుప్పిలి వెంకటరావుతో అక్కడి పరిస్థితిపై వాకబు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కవిటి: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సముచిత ప్రాధాన్యం ఇస్తున్నామని వక్తలు అన్నారు. ఆదివారం మండలంలోని ప్రగడపుట్టుగ ఒకటవ ప్రాదేశికం పరిధిలో మండలపరిషత్ నిధులు రూ. ఒక లక్ష వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కవిటి-1 ఎంపీటీసీ సభ్యుడు పూడి నీలాచలం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల కోఆప్షన్ సభ్యులు పినింటి జయరావు, నాయకులు బి.రమణమూర్తి, వార్డు సభ్యుడు జయకృష్ణ, బెందాళం వరప్రసాద్ పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

నేడు పైలాన్ వద్ద పాదయాత్ర వార్షికోత్సవం

ఇచ్ఛాపురం రూరల్: ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అప్పటి టీడీపీ ప్రభుత్వం దుశ్చర్య పాలనపై విరుచుపడుతూ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగు పర్చేందుకు ప్రారంభించిన ప్రజాసంకల్పయాత్రకు సోమవారంతో ఆరేళ్లు పూర్తవుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాసంకల్పయాత్ర ముగిసిన లొద్దపుట్టి విజయ స్థూపం వద్ద సోమవారం ఉదయం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావుల చేతులు మీదుగా కేక్ కట్ చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

సామాజిక, గ్రంథాలయ భవనాలు ప్రారంభం

మందస: మండలంలోని సొండిపూడిలో షెడ్యూల్ సామాజిక భవనం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన గ్రంథాలయాన్ని ఎంపీపీ డొక్కరి దానయ్య ఆదివారం ప్రారంభించారు. సమాజానికి మావో, అంబేడ్కర్ ఆలోచన విధానమే సరైన మార్గమన్నారు. మట్ట ధనరాజు అంబేడ్కర్ వేషధారణ, కళం, గళం రిలేషన్స్ పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, సర్పంచ్‌లు చిచ్చుల నళినీ, గుసిరి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు దడ్డ దమయంతి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, ఇప్పిలి మోహనరావు, నగిరి శ్రీనివాసరావు, దైవకటాక్షం, మిస్క కృష్ణ, వై.తులసీదాసు, గోపాల్, దుర్యోధన, నగిరి విజయ్ బాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



భవనాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దానయ్య